విశాలాంధ్ర అనకాపల్లి
పేజి నెం. 6
శుక్రవారం 29, ఆగస్టు 2025

తెలుగు భాష పై మాధుర్యాన్ని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-పాయకరావుపేట: తెలుగు భాషా దినోత్సవ వేడుకలు స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త, పెద్దాపురం మహారాణి కళాశాల విశ్రాంత ఆచార్యులు డాక్టర్ జోస్యుల కృష్ణబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న అంతర్గత శక్తులను వెలికి తీయాలని, మాతృభాష పట్ల మమకారం కలిగి ఉండాలని, గ్రాంధిక భాషను వ్యవహారిక భాషలోనికి తీసుకురావడానికి గిడుగు రామ్మూర్తి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ప్రతి ఒక్కరూ సుమతి శతకం, కృష్ణ శతకం, సుమతీ శతకం లోని పద్యాలు రోజుకు ఒకటి చొప్పున తప్పక నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు బాల గేయాలు, శతక పద్యాలు, కథా రచన పోటీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో అకడమిక్ ఇంచార్జులు డి.వి.శ్రీనివాస్, అపర్ణ, నీలావేణి, సంధ్యారాణి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ అమరవీరులకు నివాళి

విశాలాంధ్ర- అనకాపల్లి: 25 ఏళ్ల క్రితం విద్యుత్ ఛార్జీలు పెంచి నందుకు నిరసనగా హైదరాబాదులోని బషీర్బాగ్లో ఆందోళన చేసిన వామపక్ష కార్యకర్తలైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిలను అప్పటి చంద్రబాబు ప్రభుత్వం కాల్పులు జరిపి అమానుషంగా అత్యాచారించిన వారి మరణానికి సంతాపంగా స్థానిక సిపిఐ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామ నాయుడు మాట్లాడుతూ విద్యుత్ అమరవీరుల సాక్షిగా ఆనాడు ఉన్న పరిస్థితే నేటికీ కొనసాగుతున్నాయని ఆరోజు విద్యుత్ ఛార్జీలు పెంచినందుకు నిరసన తెలియజేయగా కాల్పులు జరిపారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం నివాస గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించి ప్రజలపై భారం మోపాలని చూస్తుందని, అంతేగాక వేలామంది మీటర్ రీడింగ్ ఉద్యోగులను రోడ్డున పడేయాలని చూడడం దుర్మార్గం అన్నారు. తిరగబడి స్మార్ట్ మీటర్లు బిగింపును అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వై.ఎన్. భద్రం, వి య్యపు రాజు, కోరుబిల్లి శంకర్రావు, ముక్కాముల చిన్ని, నరాల శెట్టి సత్యనారాయణ,గండేపల్లి చిరంజీవి, మత్తుర్తి సూరిబాబు, మహాలక్ష్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించి, స్మార్ట్ మీటర్లు బిగించడం ఆపకపోతే గతంలో పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.

1న మాడుగులలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభానికి సన్నాహాలు

మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

విశాలాంధ్ర-వి.మాడుగుల: సెప్టెంబర్ 1వ తేదీన మాడుగు లలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నామని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తెలిపారు. గురువారం ఈ ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ హాజరవుతారన్నారు. అదే విధంగా కోటి పది లక్షలతో డిగ్రీ కళాశాల శంకుస్థాపన కూడా ఆరోజే జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు, పెద్దేరు రిజర్వాయర్ చైర్మన్ అడ్డేపల్లి జగ్గారావు, టిడిపి మండల అధ్యక్షులు నందారపు సన్యాసిరావు, టిడిపి మండల కార్యదర్శి పుప్పాల రమేష్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు లలితా జ్యువెలర్స్ సిబ్బంది తోడ్పాటు

విశాలాంధ్ర-అచ్యుతాపురం: స్థానిక ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు ఒకరోజు భోజన సదుపాయం కల్పించడం అభినందనీయమని పాఠశాల వ్యవస్థాపకులు పివిస్ పట్నాయక్ అన్నారు. గురువారం లలిత జ్యువెలరీ మార్ట్ లిమిటెడ్ విశాఖపట్నం బ్రాంచ్ పనిచేస్తున్న ఫోరం మేనేజర్ డి ఎస్ ఎన్ పట్నాయక్, పి శశి భూషణ్ రావు, జ్యువెలరీ సిబ్బంది ఆధ్వర్యంలో దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలల్లో సుమారు 60 మంది విద్యార్థులకు మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా ఫోరం మేనేజర్ డిఎస్ఎన్ పట్నాయక్ మాట్లాడుతూ ఏ ఆసరా లేని దివ్యాంగులకు ఒక పూట భోజన సదుపాయం కల్పించడంలో ఆత్మసంతృప్తి కలిగిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, లలిత ఫోరం సిబ్బంది పాల్గొన్నారు

యూరియా కోసం రైతాంగం తిప్పలు

విశాలాంధ్ర- కే కోటపాడు: రైతులు వరి నాట్లు వేసుకుని యూరియా కోసం తిండి తిప్పలు లేకుండా సచివాలయాల చుట్టూ తిరుగుతున్నా. యూరియా దొరకలేని పరిస్థితి పాలకులు కల్పించారని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రొంగలి ముత్యాల నాయుడు మండల కార్యదర్శి వనుము సూర్యనారాయణ లు విమర్శించారు. గురువారం వారు సూరెడ్డిపాలెం రైతులతో కలిసి కొంతసేపు ధర్నా నిర్వహించారు. ఢిల్లీలో తాసిమి చెవిలో పెంటన్నే జరుగుతుందని ప్రగల్భాలు పలుకుతున్న అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ జిల్లా రైతాంగానికి ఏం చేశారని విమర్శించారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఎంపీ సీఎం రమేష్ , రైవాడ రిజర్వాయర్ పైనున్న ఏజెన్సీ గ్రామాల్లో చింతలపూడి హైడ్రో పవర్ ప్రాజెక్టు కోసం ఆదాని కంపెనీ సంస్థలకు చేసిన కృషిలోని పర్యటనలో ఉన్న శ్రద్ధ, మన రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు . ఇప్పటికైనా వారిరువురూ రైతు సమస్యలపై దృష్టి సారించాలని కోరారు.

అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం

విద్యా ఆధ్వర్యంలో మహాసభ

విశాలాంధ్ర-యలమంచిలి: రాంబిల్లి మండలం రాంబిల్లి నాలుగు రోడ్లో ఐద్వా అనకాపల్లి జిల్లా జాయింట్ సెక్రెటరీ సిహెచ్ మంగతాయారు మాట్లాడుతూ అక్టోబర్లో 13 14 15 తేదీల్లో ఐద్వా రాష్ట్ర మహాసభలో జరుగుతూ ఉన్నాయి. ఆ సందర్భముగా ఈనెల 31వ తేదీన అనకాపల్లి జిల్లా కసింకోట గ్రామంలో ఐద్వా జిల్లా మహాసభలు జరుగుతూ ఉన్నాయి. సందర్భంగా ఈరోజు రాంబిల్లిలో స్థానిక కమిటీ సభ్యులతో పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ మహాసభ సందర్భముగా స్థానిక సమస్యల రాంబిల్లి ఏపీఐఐసీలో కాలనీల సమస్యలు మీద అక్కడున్న స్థానికుల ఇబ్బంది పడుతున్నారని స్థానిక సమస్య పరిష్కారం చేయాలని, మహిళలకు ఉపాధి కల్పించాలని, మద్యం మత్తు పదార్థాలను నియంత్రించాలని డ్వాక్రా మహిళలకు జీరో వడ్డీతో రుణాలు ఇవ్వాలని ఫ్రీ బస్సులు రాంబిల్లి మండలానికి పెంచాలని మత్స్యకార మహిళలకు ఉపాధి కల్పించాలని బ్రాండిక్స్ లో మహిళా కార్మికులకు కనీస వేతన 21000 ఇవ్వాలని, ఈ కార్యక్రమంలో రాజేశ్వరి లక్ష్మీ భవాని దేవి, జగదీశ్వరి, తలుపులమ్మ, పైడమ్మ, మాతమ్మ, కనకమాలక్ష్మి, రామలక్ష్మి, వెంకటలక్ష్మి, రమణమ్మ, వరహాలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మహాలక్ష్మి అమ్మవారి జాతర

అమ్మవారిని దర్శించుకున్న మంత్రి అనిత

విశాలాంధ్ర- యస్. రాయవరం : మండలంలోని వమ్మ వరం గ్రామంలోని మహాలక్ష్మి అమ్మవారి జాతర వైభవంగా జరిగింది. గురువారం ఉదయం నుంచి భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు అమ్మవారిని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. సాయంత్రం అమ్మవారు ఊరేగింపు తో పాటు భారీ బాణాసంచా కాల్చడం జరిగింది . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాలపర్తి పాపారావు ,ఎంపీటీసీ బలం సూరిబాబు ,మాజీ ఎంపీపీ వై వీఆర్ రాజు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం ,మాజీ ఎంపిటిసి పెట్ల బుజ్జి, టిడిపి సీనియర్ నాయకులు ఎం .వెంకటరావు ,గుర్రం రామకృష్ణ, తుమ్మపాల నాగేశ్వరరావు ,కందుల వెంకటేశ్వరరావు ,దోసపాత్రుని సందీప్ ,మంచాల వంశీ, జనసేన నాయకులు ఒగిరంటి కృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర-యస్.రాయవరం :మండలంలోని ధర్మవరం నుండి ఎస్ రాయవరం కు వచ్చే మార్గం లో ఎదురు ఎదురుగా వస్తున్న ఆటోలు ఢీ కొట్టడంతో జరిగిన ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానిక ఎస్సై వి. విభీషణరావు అందించిన వివరాల ప్రకారం గురువారం ఉదయం ఆటోలో దీపుల ప్రమాదంలో ఎస్. రాయవరం వైపు వస్తున్న ఆటోలో ప్రయాణిస్తున్న కొండలరావు సుశీల రాజులమ్మకు గాయాలయ్యాయి. వీరిని 108 లో నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు ఎస్సై వెల్లడించారు ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

30న కలిగొట్లలో జాతి నేతల విగ్రహాల ఆవిష్కరణ

విజయవంతానికి ఏపీఎస్ సంఘ నాయకులు విజ్ఞప్తి

విశాలాంధ్ర-దేవరపల్లి : ఆగస్టు 30న కలిగొట్ల గ్రామంలో మహనీయులు, రాజ్యాంగ రూపశిల్పి బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్, మాజీ భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 8 గంటల నుంచి గ్రామంలో మహనీయుల చిత్ర పటాలతో డప్పు కళాకారుల ప్రదర్శన, మహిళల కోలాటం, తీన్మార్ వాయిద్యం, మంగుగుండు సామాగ్రితో ఊరేగింపు (జాతర) మహోత్సవం జరుగుతుందని ఆ సంఘ మండల అధ్యక్షులు కాటపల్లి అప్పారావు తెలిపారు. ఉదయం 10 గంటలకు జాతి నేతల విగ్రహాలను ఆవిష్కరిస్తారన్నారు. కార్యక్రమం అనంతరం భారీగా సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారన్నారు. కుల, మత, ప్రాంతీయ, లింగ బేధాలు లేకుండా మనుషులందరినీ సమానత్వ భావజాలంగా ప్రపంచం ముందు నిలిపిన ఆ మహనీయుల విగ్రహావిష్కరణలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో.. గండి బాబ్జి

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని పలు గ్రామాలలో గ్రామ పెద్దలు, ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో బుధవారం గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మొగలిపురం గ్రామపరిధి లలో యువకులు ఏర్పాటుచేసిన గణేశుని మండపాలను ఏపీ ఆయిల్ ఫెడ్ చైర్మన్,తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు,పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు గండి బాబ్జి పాల్గొని స్వామిని దర్శించుకుని ప్రజల సుభిక్షంగా ఉండాలని దేవుని ప్రార్థించడమైనది. అలాగే అరిరెడ్డి పాలెం గ్రామంలో వైసిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కోటన రాము గణేష్ నవరాత్రి ఉత్సవాలు లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రారంభమయ్యాయి. రావులమ్మపాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. పెదయాత పాలెం లో శ్రీ గౌరీ పరమేశ్వర సహిత ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రములో వినాయక నవరాత్రులు బంబిమాంబ యూత్ ఆధ్వర్యంలో వినాయకుని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పలు గ్రామాలలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ గండి దేముడు బాబు , ఎంపీటీసీ తమరాన సన్యాసమ్మ బంగారు నాయుడు, అంగటి నానాజీ, వెన్నెల శంకర్,గండి దేవుళ్ళు,నరేష్, శ్రీకాంత్ రెడ్డి గణేష్,లెక్కల శ్రీను , రాశ్బల్లి బండయ్య,బైలపూడి రాంబాబు, పోతునాయుడు మొదలగు వారు పాల్గొన్నారు.

నూతన బార్ పాలసీకు సమయం పొడిగింపు

జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజు ఆఫీసర్ వి.సుధీర్

విశాలాంధ్ర-అనకాపల్లి: ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నూతన బార్ విధానం 2025-28 లో భాగంగా జీవీఎంసీ అనకాపల్లి జోన్, నర్సీపట్నం, ఎలమంచిలి మునిసిపాలిటీల పరిధిలో నోటిఫై చేసిన బార్, రెస్టారెంట్ ఏర్పాటుకు సంబంధించి దరఖాస్తు చేసుకునేందుకు గడువును ఈనెల 29 సాయంత్రం 6.00 గంటలవరకు పొడిగించినట్లు ప్రొహిబిషన్ %ఁ% ఎక్సైజు ఆఫీసర్ వి. సుధీర్ తెలిపారు. అసక్తి గల దరఖాస్తు దారులు 5 లక్షల రూపాయలు నాన్ రిఫండబుల్ దరఖాస్తు రుసుము , 10 వేల రూపాయలు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి నిర్ణయిత గడువు లోగా తమ దరఖాస్తును ఆన్ లైన్ ద్వారా https://oc.hpfsproject.com , లైన్ లో హైబ్రిడ్ విధానం ద్వారా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజు ఆఫీసర్, అనకాపల్లి వారి కార్యాలయం లో సమర్పించడం ద్వారా బార్, రెస్టారెంట్ కేటాయింపు కు సంబంధించిన డ్రా లో ఉండవచ్చు అని తెలిపారు. బార్ ల కేటాయింపు డ్రా ఈనెల 30 ఉదయం 8.00 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో తీస్తామని తెలిపారు.

నేడు పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని సబ్బవరం-01 సెక్షన్ పరిధిలోని 33/11కెవి సబ్బవరం సబ్ స్టేషన్ పరిధిలో 11కెవి సబ్బవరం ఎంహెచ్క్యూ టౌన్ 01 ఫీడర్ ప్రీ మాన్సూన్ ఇన్స్పెక్షన్ జరుగుతుంది. కావున ఈనెల 29వ తేదీ శుక్రవారం ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు విద్యుత్తు అంతరాయం కలుగుతుందని కసింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ఫీడర్ పరిధిలోని సబ్బవరం జోడిగుళ్ళు జంక్షన్, చిన్న గొల్లలపాలెం, పేద నాయుడుపాలెం, చిన్నయ్యపాలెం, ఆరిరెడ్డిపాలెం, గొట్టివాడ, గాలిభీమవరం, లగిసెట్టిపాలెం, రావులమ్మపాలెం, అసకపల్లి, అసకాపల్లి గ్రామాల వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని తెలిపారు. ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా కోరారు.

సత్యవరం విలీన ప్రాంతాన్ని మాసాహెబ్ పేటలో కలపాలి

విశాలాంధ్ర-పాయకరావుపేట: మండలంలోని సత్యవరం గ్రామంలో విలీన ప్రాంతాన్ని మాసాహెబ్ పేటలో కలపాలని సత్యవరం విలీన ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు సత్యవరం విలీన ప్రాం తంలోని సుమారు 100 కుటుంబాలను మాసాహెబ్ పేట గ్రామంలో కలపాలని కోరుతూ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విలీన ప్రాంత ప్రజలు మాట్లాడుతూ తాము నివసిస్తున్న ప్రాంతం సత్యవరం రెవెన్యూ పరిధిలో ఉందని తెలిపారు. దీని కారణంగా తాము ఉంటున్న ప్రాంతాన్ని సత్యవరం గ్రామంలోకి విలీనం చేశారని తెలిపారు. అయితే తమకు చెందిన ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఓట్లు, భూములు, కుటుంబాలు మాసాహెబ్ పేట కు చెందినవిగా ఉన్నాయని తెలిపారు. తమ కుటుంబాలను గతంలో లాగా మాసాహెబ్ పేట గ్రామ పరిధిలో ఉండేలా మార్చాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గంటా వీర్రాజు, గెద్దమూరి సత్తిబాబు, కంకిపాటి కిషోర్, గంటా శివ, కంకిపాటి రాధమ్మ, కొంతం లోవలక్ష్మి, కంకిపాటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని తండ్రి, కొడుకు మృతి

విశాలాంధ్ర-పాయకరావుపేట: ప్రమాదవశాత్తు రైలు ఢీకొని తండ్రి, కొడుకులు మృతి చెందినట్లు తుని రైల్వే ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. పాయకరావుపేట కు చెందిన తండ్రి, కొడుకులు బొర్రా అనిల్, గుణశేఖర్ ఇద్దరూ కలిసి తుని స్టేషన్లో రైలు ఎక్కేందుకు నాగరాజుపేట రైల్వే గేట్ వద్ద తాండవనది పై నిర్మించిన రైలు వంతెన పట్టాల దాటుతుండగా వెనుక నుండి గుర్తు తెలియని రైలు ఢీకొంది. ఈ ప్రమాదంలో తండ్రి, కొడుకు ఇద్దరు మృతి చెందారు. అయితే మొదట గుణశేఖర్ మృతదేహాన్ని రైల్వే పోలీసులు కనుగొన్నారు. కొడుకు కనపడకపోవడంతో, భర్త కనిపించక పోవడంతో భార్య పాయకరావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. తండ్రి, కొడుకులు ఇద్దరూ కలిసి మంగళవారం రాత్రి బయలుదేరగా కొడుకు మృతదేహం కనపడటంతో, తండ్రి కూడా మరణించి ఉండవచ్చు అని రైల్వే పోలీసులు భావించి రైలు వంతెన కింది భాగంలో ఉన్న తాండవ నదిలో వెతకటంతో అనిల్ మృతదేహం కూడా ఆచూకీ లభించింది. తండ్రి, కొడుకుల మృతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తుని రైల్వే ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

ప్రముఖ హోల్సేల్ కాయగూరల వర్తకుడు

సూరిశెట్టి జగదీష్ మృతి

విశాలాంధ్ర-అనకాపల్లి: అనకాపల్లి హోల్సేల్ కాయగూరల హోల్సేల్ వర్తకులు సూరిశెట్టి జగన్మోహనరావు (జగదీష్)55 గురువారం సాయంత్రం ఆకస్మికంగా మృతి చెందారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. జగదీష్ అనకాపల్లి శ్రీ గౌరీ హోల్సేల్ కాయగూరల వర్తక సంక్షేమ సంఘం అధ్యక్షులుగా చాలా కాలం పని చేశారు. ఆయన మృతి కాయకూరల వర్తక వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను విశాఖ పట్నం కొంత తరలించగా ఈ సాయంత్రం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతి పట్ల వర్తకసంఘం నాయకులు కాండ్రేగుల ఆదినారాయణ, మల్ల జగ్గాప్పారావు, వైయస్ శ్రీను, కొలకుల శివ, బలుసుపల్లిశ్రీను సంతాపం తెలియజేశారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర-యస్.రాయవరం: మండలంలోని వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం మండలంలోని ఎస్. రాయవరం, అడ్డురోడ్డు ,ధర్మవరం, సోమదేవపల్లి, దార్లపూడి, పెదగుమ్ములూరు తదితర గ్రామాలలో వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేశారు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

గీత కార్మికులకు చంద్రన్న బీమా అమలు చేయాలి

విశాలాంధ్ర-పాయకరావుపేట: గీత కార్మికులకు గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేసిన విధంగా పది రూపాయలతో 10 లక్షల చంద్రన్న బీమా పథకాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కూడా అమలు చేయాలని గీత కార్మికుల అధ్యక్షులు గుత్తుర్తి పాండురంగ కోరారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు ఆదేశాలు మేరకు మండలంలోని గోపాలపట్నం గ్రామంలో ఇటీవల చెట్టు నుండి కింద పడి మంచంలో ఉండి చికిత్స పొందుతున్న గీత కార్మికుడు బాదిలవేయిన నాగేశ్వరరావు కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికులకు ప్రభుత్వం చెల్లించే ఆర్థిక సహాయం విడుదల చేయాలని కోరారు. గాయపడిన కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లి రాంబాబు, పాలకి వెంకన్న, అనుసూరి ఆనంద్, ఇళ్ళ చిట్టిబాబు, నొల్ల సురేష్, పిల్లి లోవరాజు, పిల్లి రాజు, వెంకటేష్, గుత్తుర్తి మాణిక్యం, కోశెట్టి చిన్నయ్య, కోశెట్టి శ్రీను, కర్రి అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

రంగు మారి దుర్వాసనతో కూడిన మంచినీరు

- అదే నీటిని తాగుతున్న కాలనీవాసులు

- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-నాతవరం : నాతవరం మండల కేంద్రం పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న కాలనీ నందు సుమారు 15 రోజుల నుండి రంగు మారిన, దుర్వాసనతో కూడిన మంచినీరు రావడంతో కాలనీవాసులు నానా ఇబ్బందులు పడుతూ ఆ నీటినే తాగుతున్నారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ వారికి, ఎంపీడీఓ కార్యాలయం నందు ఒక అధికారికి ఫోన్ ద్వారా ఈ నెల 15 వ తారీఖున తెలియపరచగా కనీసం వచ్చి సమస్య ఎక్కడ ఉందని గుర్తించిన దాఖలాలు లేవు. పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రస్తుతం కాలనీ నందు జ్వరాల బారినపడిన అనేకమంది ఉన్నారు. ఈ నీరు త్రాగడం వల్ల ఇంకా ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తాయని కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇకనైనా అధికారులు ఈ కాలనీవాసుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పై అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపుతారని కాలనీవాసులు కోరుతున్నారు.

అత్యంత వైభవంగా మరిడి మాంబ జాతర

విశాలాంధ్ర-కోటవురట్ల: కోటవురట్ల గ్రామ దేవత మరిడిమాంబ జాతరను భక్తులు, గ్రామస్తులు అత్యంత వైభవంగా గురువారం జరుపుకున్నారు. అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో పూల మాలల అలంకరణతో సుందరంగా తీర్చిదిద్దారు. కైలాసపట్నం, కోటవురట్ల, తంగేడు, లింగాపురం, రాజుపేట, గొట్టివాడ, సుంకపూరు తదితర గ్రామాల నుంచి అమ్మవారిని దర్శించుకోవడానికి అత్యధిక సంఖ్యలో భక్తులు రావడంతో, వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ నిర్వహణ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించుకోవడానికి ఉదయం నుండి మహిళలు యువకులు బారులు తీశారు. అమ్మవారికి చీర జాకెట్టు పసుపు కుంకుమ ఇతర ఆభరణాలు అందజేసి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులను అలరించడానికి పలు ప్రదేశాల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పండగ ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ వారు గట్టి బందోబస్తుని ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులైన జానకి శ్రీనివాసరావు, జానకి హరిబాబు, పుట్టేటి సూర్యారావు, పిసపాత్రుని బాబ్జి, కరిరెడ్డి ఏసు, పిసపాత్రుని వరహాలబాబు, బత్తుల శ్రీను, రామకృష్ణ ఇతర పెద్దల సహాయ సహకారాలతో మరిడిమాంబ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించారు.

అనకాపల్లి జిల్లా కిసాన్ కాంగ్రెస్

చైర్మన్గా 'గుమ్మెళ్ల'

విశాలాంధ్ర-నక్కపల్లి: మండలంలోని కాగిత గ్రామానికి చెందిన గుమ్మళ్ళ గోవిందరావు అనకాపల్లి జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ గా నియమిస్తూ ఏపి స్టేట్ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కె. ప్రభాకర్రావు ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా గుమ్మళ్ళ గోవిందరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం ఎనలేని సేవలు అందించడం జరిగిందని, పార్టీకి చేసిన సేవలను గుర్తించి అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ చైర్మన్ గా నియమించినట్లు తెలిపారు. తనను కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ గా నియమించినట్లు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, లోక్సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, జాతీయ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ సుఖపాల్ సింగ్ ఖైరా, జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసివేణుగోపాల్, రాష్ట్ర చైర్మన్ కె.ప్రభాకర్రావు, ఏపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిలారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఇన్ఛార్జి మానిక్ ఠాగూర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మీసాల సుబ్బన్న, నియోజకవర్గ ఇన్ఛార్జిలకు వివిధ అనుబంధ సంఘాలకు నేతలకు గోవిందరావు కృతజ్ఞతలు తెలిపారు. కిసాన్ చైర్మన్ గా జిల్లాలోని రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కారం చేసేలా కృషిచేస్తానన్నారు. రైతులు కోసం పనిచేసేందుకు సంసిద్ధంగా ఉన్నానన్నారు.

స్మార్ట్ మీటర్లను తక్షణమే రద్దు చేయాలి

సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర-అనకాపల్లి: స్థానిక సిపిఐ కార్యాలయంలో గురువారం 25 ఏళ్ళ క్రితం విద్యుత్ ఛార్జీలను పెంచినందుకు నిరసన కార్యక్రమంలో వామపక్ష కార్యకర్తలు అమరులైన విషయం తెలిసిందే. వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ. అమరులైన కార్యకర్తలు రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, ముగ్గురు ప్రాణాలను ఇప్పుడున్న కూటమి ప్రభుత్వ సీఎం చంద్రబాబు నాయుడు వామపక్ష కార్యకర్తలపై పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని ఆందోళన చేపట్టిన ఈ ముగ్గురు కార్యకర్తలను అన్యాయంగా పొట్టన పెట్టుకున్న ఆనాటి సీఎం ఈ రోజు గుర్తు చేశారు. మళ్లీ అధికారంలోకి రాకముందు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని మాయమాటలు చెప్పి ఈరోజు ప్రజలపై ట్రూ అప్ చార్జీలు పేరుతో విపరీతంగా విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని పెద్దినా చేశారు. పేద ప్రజల కడుపు కొట్టి పెద్దోళ్ళ కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని, సీఎం చంద్రబాబు ప్రభుత్వ అదానీజాతులతో ఆదానితో కలిసి స్మార్ట్ మీటర్లు తీసుకొచ్చి ప్రజల పీకల నొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని తక్షణమే స్మార్ట్ మీటర్ల బిగింపును విరమించుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చంద్రబాబు కల్లబొల్లు మాటలు మానుకోవాలని విద్యుత్ ఛార్జీల భారం తోపాటు 1500 రూపాయలు ఎగ్గొట్టారని నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఎప్పుడిస్తారో చెప్పాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులు వ్యసనాలకు బానిసలై కుటుంబాలు చెల్లాచెదురై, మరికొంత మంది రోడ్లు పైన తిరుగుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు డబుల్ ఇంజన్ సర్కార్ మోడీ కాళ్ళ కింద కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కోసం ఆలోచించి స్మార్ట్ మీటర్లు ఆలోచన విరమించుకొని, విద్యుత్ చార్జీలను తగ్గించాలని లేనిపక్షంలో విద్యుత్ అమరవీరుల సాక్షిగా మరో విద్యుత్ ఉద్యమం చేపడతామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వియ్యపు రాజు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు త్రినాథ్ నరాల శెట్టి సత్యనారాయణ, విత్తనాల పోతురాజు, సింహాద్రి, జీవి రావు, ఆనంద్, శేఖర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన పత్రాల పంపిణీ

విశాలాంధ్ర-నర్సీపట్నం: నర్సీపట్నం మున్సిపాలిటీ లో అబిడ్స్ సెంటర్ నందు ఉన్న పళ్ళ దుకాణాల వద్ద కు అనకాపల్లి జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ రవికుమార్, నర్సీపట్నం మార్కెటింగ్ కమిటీ సెక్రెటరీ భువనేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ ఆఫీసర్ రవితేజ ఆధ్వర్యంలో అరటి, బొప్పాయి, సపోటా, దానిమ్మ, యాపిల్ పళ్ళు అమ్మే షాపులు వద్దకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి కాల్షియం కార్బైడ్ వాడకూడదని దానివల్ల ఆరోగ్యానికి వచ్చే నష్టాల గురించి వివరించడం జరిగింది. షాపుల నుండి పళ్ళ శాంపిల్స్ సేకరించారు. కాల్షియం కార్బైట్ వాడినట్లయితే వారి పైన కేసులు నమోదు చేస్తామని అన్నారు. కార్బైట్ రహిత పండ్ల వినియోగంతో ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుకుందామని రంగు పూసి మోసపో కూడదని ప్రజల అవగాహన కల్పించారు. కాల్షియం కార్బైట్ ఉపయోగించి ఎవరైనా పండ్ల వ్యాపారులు పండ్లను కృత్రిమంగా మగ్గపెట్టినట్లు భావించి

విశాలాంధ్ర
అనకాపల్లి
పేజీ : 2
శుక్రవారం 29, ఆగస్టు 2025

వినూత్నంగా గణనాథుడి విగ్రహాలు ఏర్పాటు

భక్తులను ఆకర్షిస్తున్న మర్రిమాను, చిడతల దెబ్బ వీధిలో వినాయకుడు

విశాలాంధ్ర-గొలుగొండ: వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ప్రతి వీధిలో ఏర్పాటుచేసిన గణనాథుని విగ్రహాలు చూపర్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గొలుగొండ మండలం ఏ ఎల్ పురం గ్రామంలో మర్రిమాను వీధి, చిడతల దిబ్బ వీధుల్లో ఏర్పాటుచేసిన గణనాథులు విగ్రహాలు మరింత శోభయమానంగా భక్తులకు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా మర్రిమాను వీధిలో గణేష్ యూత్, చిడతల దెబ్బ వీధిలో శ్రీశ్రీశ్రీ బాల వినాయక యూత్ ఆధ్వర్యంలో వినాయక మందిరాలు విశేసంగా ఆకట్టుకుంది. తొమ్మిదవ రోజున భారీ స్థాయిలో అన్న సమరాధనా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కమిటీ తెలిపింది.

అంబరాన్నంటుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-చోడవరం: రాష్ట్రంలోని స్వయం భూ దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం స్వయం భూ కార్యసిద్ధి గణపతి దేవస్థానంలో ను, 140 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన పి.ఎస్.పేట. బ్రాహ్మణ వీధి శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం లోనూ ప్రారంభమైన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో రెండవ రోజైన గురువారం రిషి పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్తానిక ఎమ్మెల్యే, ఉత్సవ గౌరవ అధ్యక్షుడు కె.ఎస్.ఎన్.ఎస్. రాజు, భక్తులు, ఉత్సవ కమిటీ చే సామూహిక లక్ష్మి గణపతి హెూమం నిర్వహించారు. స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో 2 వరోజు దూర్వ సహిత పసుపు వర్ణం లో కార్యసిద్ధి గణపతి స్వామి దర్శనం ఇచ్చారు. పిఎస్ పేట శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో గోపూజ రిత్విక్ పూజ నిర్వహించారు. సర్వ శ్రేయోభివృద్ధికి వేకువ జామునే భక్తులచే మహా గణపతికి పురుష సూక్త విధానంలో పంచామృత అభిషేకములు, గణపతి అధర్వణ శీర్షం తో ప్రత్యేక పూజలు, ఉపనిషత్తు పారాయణం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచలి చలపతిరావు తెలియజేసారు. చోడవరం చరిత్రలో ఓ మధురానుభూతిగా 63 అడుగుల ఆది గణపతి విగ్రహాన్ని సి డి ఎం కమ్యూనిటీ సద్భావ టీం ఆధ్వర్యంలో స్థానిక హోర్డింజి రెస్ట్ హౌస్ లో నెలకొల్పారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చు స్వామిగా, కార్యసిద్ధి గణపతిగా చరిత్ర ప్రసిద్ధి చెందిన స్వయంభు కార్యసిద్ధి గణపతి, భక్త సులబుడగు శ్రీ లక్ష్మీ గణపతిని నవరాత్రి ఉత్సవాలు లో దర్శించుకోవడం ఓ విశేషం. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ. ఎస్ వి వి సత్యనారాయణ మూర్తి, పి ఎస్ పేట శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం చైర్మన్ పుట్రేవు శ్యాం ప్రసాద్, స్వయం భు శివాలయం చైర్మన్ గూనూరు సురేష్, ప్రధాన అర్చకులు కొడమంచలి వెంకట్రావు, కొడమంచలి షణ్ముఖ శాస్త్రి (శ్రీనివాస్), సంగీస విగ్నేష్, మహేష్, ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పసుమర్తి సాంభశివరావు, ఉప్పల సతీష్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జేపీ అగ్రహారం భూ సమస్యపై కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టాలి

- ఐదు తరాలుగా సాగులో ఉన్న రైతులకు పట్టాలివ్వాలి
- రైతుకూలీసంఘం డిమాండ్

విశాలాంధ్ర-అనకాపల్లి: జిల్లాలో రోలుగుంట మండలం, జేపీ అగ్రహారం గ్రామంలో ఐదు తరాలుగా భూములను సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని, ఎమ్మార్వో కృష్ణమూర్తి అక్రమంగా రైతుల భూములపై ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చిన పట్టాలను రద్దు చేయాలని, ఆ ఎమ్మార్వో పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు ర్యాలీ గా వెళ్లి,గేటు వద్ద ధర్నా చేపట్టారు. ధర్నా అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి ని రైతు ప్రతినిధులు కలిసి వినతి పత్రం అందజేసి, సమస్యను వివరించారు. ఈ ధర్నాకు మద్దతుగా రైతుకూలీసంఘం(ఆంధ్ర ప్రదేశ్) జిల్లా కార్యదర్శి కోన మోహన్ రావు మాట్లాడుతూ ఐదు తరాలుగా సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వని అధికారులు,అక్రమ పద్ధతిలో ఇనాం భూముల పేరుతో రికార్డులను తారుమారు చేసి ప్రైవేటు వ్యక్తులకు పట్టాలివ్వడం దుర్మార్గమన్నారు. 1956 ఇనాముల రద్దు చట్టం, రైత్వారి కన్వర్షన్ ప్రకారం 1967 లోనే గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి 1 నుండి 93 సర్వే నెంబర్ ల వరకు సర్వే రికార్డులు, గ్రామపటం, ఎఫ్ఎంబి, ఎఫ్ఎల్ఆర్ రికార్డులు తయారుచేసి రైతులకు రైత్వారి పట్టాలను (ఫారం -8) ఇచ్చారని, వీటి ఆధారంగా ప్రభుత్వానికి భూమి పన్నులు కూడా చెల్లిస్తున్నారని, 1976 వరకు నర్సీపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు కూడా జరిగాయని ఇన్ని రికార్డులు స్పష్టంగా రైతులకే హక్కులు ఉన్నాయని నిరూపిస్తున్నప్పటికీ, అకస్మాత్తుగా వీటిని ఇనాం భూములని చెప్పి, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, ప్రైవేట్ వ్యక్తులకు, ఎప్పుడో గతించిపోయిన ఇనాం భూముల చట్టం ఆధారంగా పట్టాలు కల్పించడం అంటే రెవెన్యూ అధికారులు అడ్డగోలుగా భూ రికార్డులు సృష్టించారని స్పష్టమవుతుందన్నారు. తక్షణమే ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చిన పట్టాలను రద్దుచేసి, ప్రైవేట్ వ్యక్తులు దౌర్జన్యంగా మంది మార్బలంతో రైతులపై దాడులు చేయడానికి, భూ ఆక్రమణకు చేస్తున్న ప్రయత్నాలను అరికట్టాలని, జిల్లా కలెక్టర్ జేపీ అగ్రహారం భూ సమస్యపై సమగ్ర విచారణ చేపట్టి, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ నాయకులు రొంగలి రమణ, డి బుచ్చిరాజు,దుంగల శంకరరావు,పెట్ల సత్యనారాయణలు మాట్లాడుతూ జేపీ అగ్రహారం భూ సమస్యను పరిష్కరించాలని అనేకసార్లు ఎమ్మార్వో,ఆర్డీవో, జిల్లా అధికారులకు మొరపెట్టుకున్నా తగిన చర్యలు తీసుకోవట్లేదని, సాగులో లేని వ్యక్తికి మాత్రం పట్టాలు చేసారని, దీనిలో స్థానిక ఎమ్మార్వో అమ్ముడు పోయి మాత్రమే ఈ పని చేశారని, కనీసం క్షేత్రస్థాయిలో రైతుల రికార్డులను పరిశీలించి, నోటీసులు కూడా ఇవ్వకుండా భూ రికార్డులు మార్చారని, ఈ అక్రమ పద్ధతులను సహించేది లేదని, మా తాత, తండ్రుల నుంచి ఐదు తరాలుగా ఈ భూములనే నమ్ముకుని ఉన్నామని, భూములపై హక్కులను వదులుకునేది లేదని, జిల్లా కలెక్టర్ తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో నవయువ సమాఖ్య రాష్ట్ర నాయకులు నందారపు భాస్కరరావు, రైతు కూలీ సంఘం సభ్యులు మరిసా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నూకాంబికా దేవస్థానం ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-నర్సీపట్నం : నర్సీపట్నం అబిద్ సెంటర్‌లో గల శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ కమిటీని గురువారం దేవాదాయ శాఖ ఈ ఓ సాంబ శివరావు, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ సమక్షంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజేష్ కండవాలు కప్పి కమిటీ సభ్యులను పరిచయం చేశారు. నూకాంబిక అమ్మవారి ఆలయ చైర్మన్‌గా కురుప్రోలు శ్రీనివాస్‌రావు, వైస్ చైర్మన్‌గా దాడి శ్రీను బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కమిటీ సభ్యులందరినీ ఈవో సాంబశివరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చింతకాయల రాజేష్ మాట్లాడుతూ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు నూతన ఆలయ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా అమ్మవారి పండుగలు అంతంత మాత్రంగానే జరిగాయని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో అంగరంగ వైభవంగా అమ్మవారి జాతర నిర్వహించామని గుర్తుచేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో, నూతన ఆలయ నిర్మాణానికి అప్పటి మంత్రిగా ఉన్న అయ్యన్నపాత్రుడు గారి కుటుంబ సభ్యులు పది లక్షలు దేవాదాయశాఖకు కట్టడంతో 40 లక్షల రూపాయలు కేటాయించిందని తెలిపారు. ఆ నిధులతో ఆలయ నిర్మాణ పనులు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగాయని కానీ, ఆలయం పూర్తికాకముందే స్లాబ్ లీకేజీలు, గర్భగుడిలో స్లాబ్ వేయడం వంటి నిర్మాణ లోపాలు చోటు చేసుకున్నాయని అన్నారు.గుడి పూర్తి చేయడానికి అవసరమైన నిధుల కోసం మరల స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు తమ కుటుంబ సభ్యులతో కలిసి మరో 10 లక్షలు చెల్లించారని, దాంతో దేవాదాయ శాఖ నుండి మరో 40 లక్షల రూపాయలు కేటాయించారని తెలిపారు. త్వరలోనే ఆలయ నిర్మాణం పూర్తవుతుందని, కొత్తగా ఏర్పాటైన ఆలయ కమిటీ బాధ్యతగా అమ్మవారి ఉత్సవాలు, పండుగలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని సూచించారు.ఆలయ చైర్మన్ కురుప్రోలు శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి పండుగను అత్యంత వైభవంగా నిర్వహించామని, రానున్న రోజుల్లో అమ్మవారి ఉత్సవాలను మరింత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ జాలమూరి బంగారు రాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రుత్తల కృష్ణ, రావణపల్లి ఆప్ చైర్మన్ రాజేశ్వరరావు, కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు, లాలం మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.